క్లుప్తంగా

రోగులకు ఫుడ్ బాస్కెట్ అందజేత



రోగులకు ఫుడ్ బాస్కెట్‌లను అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు కోరాడ కోటినాయుడు, డాక్టర్ యోగితాబాల

డెంకాడ: మండలంలోని జొన్నాడ గ్రామంలో టీబీ రోగులకు ఫుడ్‌బాస్కెట్‌లను శుక్రవారం పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు కోరాడ కోటినాయుడు సహాయంతో సమకూర్చిన బాస్కెట్‌లను మోపాడ పీహెచ్‌సీ డాక్టర్ యోగితాబాల చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఎస్ సూరిబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



విశ్రాంత అధ్యాపకుడు నరసింహంను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని సారిపల్లి సమీపంలో ఉన్న బృందావన వ్యాలీలో 1977–79లో నెల్లిమర్ల సీకేఎం ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ చదువుకున్న విద్యార్థులు శుక్రవారం కలుసుకుని సందడి చేశారు. దాదాపు 45 ఏళ్ల తర్వాత వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన స్నేహితులంతా ఒకే చోట కలుసుకుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకుంటూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రోజంతా సందడిగా గడిపారు. అనంతరం విశ్రాంత తెలుగు లెక్చరర్ నరసింహంను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో 21 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీక్షేత్రమ్‌లో సుదర్శన హోమం



సుదర్శన హోమం నిర్వహిస్తున్న అర్చకులు

విజయనగరం రూరల్: భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువై ఉన్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం సుదర్శన హోమం నిర్వహించారు. చిత్తా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవాలయ అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు, రమేష్ ఆచార్యులు వేదమంత్రాల నడుమ ప్రపంచ శాంతిని కోరుతూ హోమం చేపట్టారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు సేఫ్టీపై అవగాహన

విజయనగరం రూరల్: మండలంలోని సారిక ప్రాథమికోన్నత పాఠశాలలో రోడ్ సేఫ్టీ (భద్రత) ఎన్‌జీఓ అధ్యక్షుడు మజ్జి అప్పారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, ఏఎంసీ చైర్‌పర్సన్ నడిపేన శశిభార్గవి, మజ్జి అప్పారావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని గోల్డెన్ అవర్‌లో కాపాడడం, సకాలంలో వైద్యం అందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రోడ్ సేఫ్టీ ఎన్జీఓ జిల్లా కార్యదర్శి సైలాడ హరిబాబు, సభ్యులు జి.రిషికేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరాలపై దాడులు

విజయనగరం క్రైమ్: పేకాట శిబిరాలపై జిల్లా పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి పెద్ద చెరువు రోడ్డులో పేకాటాడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 36,635 రూపాయల నగదు.. గురజాడ అప్పారావు రోడ్డులో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి రూ. 34,420 నగదు.. ఎస్‌ఆర్‌ఐ ఆస్పత్రి సమీపంలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని 18, 200 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు వన్‌టౌన్ సీఐ బి.వెంకటరావు తెలిపారు. అదేవిధంగా టూటౌన్ పరిధి కస్పా హైస్కూల్ సమీపంలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.13,370 నగదు స్వాధీనం చేసుకున్నట్లు టూటౌన్ ఎస్సై షేక్ శంకర్ తెలిపారు.

10,371 మందికి వైద్యం

విజయనగరం ఫోర్ట్: జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా 29 వైద్య శిబిరాలు నిర్వహించారు. 10,371 మందికి వైద్యులు, సిబ్బంది సేవలందించారు. అవసరమైన మందులు అందజేశారు. బీపీరోగులు 461 మంది, షుగర్ వ్యాధిగ్రస్తులు 3,926 మంది వైద్యసేవలు పొందారు. 12,397 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 40 మందిని పెద్దాస్పత్రులకు రిఫర్ చేశారు.

సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కడదాం

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- నగరంలోని 25వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



విజయనగరం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ శ్రావణి



విజయనగరం : ప్రజలతో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకుంటున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: రాష్ట్ర చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో పథకాలు అమలు చేస్తోన్న సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించి పట్టం కట్టాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. నగరంలోని 25వ డివిజన్ 30వ నంబర్ సచివాలయ పరిధిలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణితో పాటు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు నాలుగున్నరేళ్లలో ఒక్కో కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరిస్తూ ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మద్దతు తెలపాలని కోరారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగనన్న నేతృత్వంలో గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి, సంక్షేమం జరిగిందని చెప్పారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు యడ్ల రాజేష్ మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేస్తే పారదర్శక పాలన కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు బలివాడ కాశీపతిరావు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



మెడికల్ కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు



విజయనగరం రూరల్: వైద్య శిబిరం వద్ద ఏర్పాటు చేసిన మందుల స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు

పూసపాటిరేగ: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కనిమెల్ల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొదట విడతలో భాగంగా గతేడాది సెప్టెంబర్ నుంచి అక్టోబర్ వరకు వైద్య శిబిరాలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో కోటీ 45 లక్షల గృహాలను సందర్శించి సుమారు 6.50 కోట్ల మందికి వైద్యసేవలు అందించామని చెప్పారు. కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా 5 లక్షల 50 వేల మందికి కళ్లద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే మెరుగైన వైద్యం కోసం మరో లక్షా 64 వేల మందిని రిఫరల్ ఆస్పత్రులకు పంపించినట్లు చెప్పారు. అనంతరం రోగులకు మెడికల్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మహంతి కల్యాణి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ భాస్కరరావు, డీఐఓ అచ్యుతకుమారి, వైస్ ఎంపీపీ ఎన్. సత్యనారాయణరాజు, సర్పంచ్ నడిపేన రమణ, ప్రజాప్రతినిధులు మహంతి జనార్ధనరావు, ఎడ్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నాణ్యమైన వైద్యం

విజయనగరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ తీసుకువచ్చిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంతో పేదలకు ఇంటి వద్దనే ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. విజయనగరం మండలం సారిక గ్రామంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా ప్రజలకు ఉచితం వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని ప్రజల ఆరోగ్య వివరాలు సేకరించి, అవసరమైన వారికి ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు 162 రకాల మందులను అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే అవసరమైన వారికి 18 రకాల అత్యాధునిక విధానాల్లో ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్రచికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నడిపేన శశిభార్గవి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎస్.శ్రీనివాసరావు, ఎంపీడీఓ గంటా వెంకటరావు, ఈఓపీఆర్డీ తిరుపతినాయుడు, రాకోడు పీహెచ్‌సీ వైద్యులు, వైద్య సిబ్బంది, మండల శాఖ అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక చైతన్యసభ రేపు

విజయనగరం టౌన్: బీజేపీ ఆధ్వర్యంలో బీసీ సామాజిక చైతన్య సభ జనవరి 7న నిర్వహించనున్నట్లు విజయనగరం అసెంబ్లీ కన్వీనర్ ఇమంది సుధీర్ తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, విశాఖలో జరగనున్న ఉత్తరాంధ్రా బీసీ సభను విజయవంతం చేయాలని కోరారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, వివిధ బీసీ నాయకులు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మూల భూషణ్, అప్పారావు, రమేష్, కూర్మారావు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధనుర్మాసోత్సవాలు



కలియుగ దైవం వేంకటేశ్వరస్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

విజయనగరం: శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయంలో కొలువైన మురళీకృష్ణ స్వామికి శుక్రవారం'తిరుప్పావై 'సేవ' నిర్వహించారు. అలాగే డ్రై ఫ్రూట్స్, పులిహోర, పూలదండలతో వేంకటేశ్వరస్వామిని కొలువుదీర్చారు. అనంతరం అత్యంత వైభవోపేతంగా వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షుడు నారాయణం శ్రీనివాస్, నీరజా దంపతులు, కుమ్మరిగుంట శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

డెంకాడ: మండలంలోని ఏపీఎస్పీ బెటాలియన్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 3 వరకు విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్‌కో ఏఈ పి. అప్పలస్వామినాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జొన్నాడ, ఆకులపేట, డి.తాళ్లవలస, రఘుమండ, గుండాలపేట గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

సతివాడ సబ్‌స్టేషన్ పరిధిలో..

నెల్లిమర్ల రూరల్: మండలంలోని సతివాడ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని డీఈఈ హరి ఒక ప్రకటనలో తెలిపారు. రామతీర్థం, సతివాడ 11 కేవీ ఫీడర్ల పరిధిలో మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. సతివాడ కల్లాలు, మధుపాడ, పినతరిమి, పెద తరిమి, బొడ్డపేట, బొప్పడాం, బుచ్చన్నపేట, వల్లూరు గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



పూసపాటిరేగ: నూతన లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

పూసపాటిరేగ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. పేద ప్రజల ఆర్థిక కష్టాలను తొలగించాలనే పింఛన్‌ను పెంచారని చెప్పారు. ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో పింఛన్ల పెంపు, కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. అలాగే పలువురికి డీ పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలానికి కొత్తగా 168 పింఛన్లు మంజూరు కావడంతో మొత్తం లబ్ధిదారుల సంఖ్య 10,683కు చేరుకుందని, వీరికి సుమారు రూ. 3.20 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కుల,మతాలు చూడడం లేదన్నారు. ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేస్తుంటే ఓర్చుకోలేని ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. పింఛన్‌ను మూడు వేల రూపాయలు చేయడంతో అవ్వాతాతలు, అక్కాచెల్లమ్మల మోముల్లో ఆనందం తాండవిస్తోందన్నారు. తెలుగుదేశం హయాంలో అర్హత ఉన్నప్పటికీ పింఛన్ మంజూరు కావాలంటే జన్మభూమి కమిటీల మీద ఆధారపడాల్సి వచ్చేదన్నారు. నేడు పింఛన్ల కోసం పడిగాపులు కాయకుండా ఇంటివద్దే అందుకుంటున్నారని తెలిపారు. డ్వాక్రా సభ్యులకు రుణమాఫీ చేస్తామని మాజీ సీఎం చంద్రబాబు మహిళలను మోసం చేశారని, ఈ విషయాన్ని ఎవ్వరూ మరిచిపోలేదన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, ఎంపీపీ మహంతి కల్యాణి, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఎన్.సత్యనారాయణరాజు, ప్రజాప్రతినిధులు మహంతి జనార్దనరావు, బర్రి చినఅప్పన్న, పి. లక్ష్మీనారాయణ, దాడిశెట్టి త్రినాథరావు, సన్యాసినాయుడు, రౌతు సాయికుమార్, సురేష్‌రెడ్డి, పడాల శ్రీధర్, సూరప్పన్నరెడ్డి, మహంతి లక్ష్మణరావు, టొంపల సీతారాం, ఎడ్ల రామకృష్ణ, ఎంపీడీఓ ఎం.రాధిక, ఈఓపీఆర్‌డీ శ్రీనివాసరావు, తహసీల్దార్ ఇ. భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక పింఛన్ మనమే అందిస్తున్నాం..



నెల్లిమర్ల: కొత్త పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

నెల్లిమర్ల: దేశంలోనే అత్యధిక పింఛన్ మొత్తాన్ని అందజేస్తున్న ఘనత జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం, నగర పంచాయతీకి సంబంధించి ప్రభుత్వం పెంచిన రూ.3 వేల మొత్తాన్ని పంపిణీ చేసే కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలన్నారు. చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, వామపక్షాలు కలిసి వచ్చినా జగన్ మోహన్‌రెడ్డిని ఎదుర్కోలేరన్నారు. చంద్రబాబును ఎవరూ నమ్మడం లేదని ఎద్దేవా చేశారు. అనంతరం ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడుతో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఎంపీడీఓ జి. రామారావు, నగర పంచాయతీ కమిషనర్ పి. బాలాజీప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు, వైస్ ఎంపీపీలు సారిక వైకుంఠం, పతివాడ సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, చనమల్లు వెంకటరమణ, తహసీల్దార్ డి. ధర్మరాజు, ఏపీఎం సత్యనారాయణ, సీఎంఎం గోవిందరావు, ఈఓపీఆర్‌డీ సింహాద్రి, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు రేగాన శ్రీనివాసరావు, నొవడ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

తెరుచుకున్న అంగన్‌వాడీ కేంద్రాలు



ఎ.రాయివలసలో తెరుచుకున్న అంగన్‌వాడీ కేంద్రం



నారుపేట అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలు

పూసపాటిరేగ (భోగాపురం): భోగాపురం మండలంలో పలు అంగన్‌వాడీ కేంద్రాలు శుక్రవారం తెరుచుకున్నాయి. 21 రోజులుగా అంగన్‌వాడీ సిబ్బంది సమ్మె చేస్తున్న విషయం విధితమే. అయితే సిబ్బందికి కలెక్టర్ నాగలక్ష్మి నోటీసులు జారీ చేయడంతో మండలంలోని ఎ.రాయివలస, చినఉప్పాడపేట, కొయ్యవానిపేట, దల్లిపేట, అమటాం, నారుపేట గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను సిబ్బంది తెరిచారు. బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందజేశారు.

మనోవికాసమే లక్ష్యంగా గ్రామసందర్శన



గ్రామ సందర్శనకు బయలుదేరిన విద్యార్థులు

విజయనగరం రూరల్: మండలంలోని ద్వారపూడి గ్రామాన్ని విజయనగరం పట్టణంలోని ఫోర్ట్ సిటీ పాఠశాల విద్యార్థులు శుక్రవారం సందర్శించారు. మనో వికాసమే లక్ష్యంగా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి, గ్రామ పరిపాలన, డిజిటల్ లావాదేవీలు జరిపే విధానాన్ని విద్యార్థులు పరిశీలించారు. ఉప సర్పంచ్ శ్రీనివాసరావు గ్రామాభివృద్ధి, ఇతర అంశాలను విద్యార్థులకు వివరించారు. పాఠశాల డైరెక్టర్ మధు మాట్లాడుతూ, విద్యార్థులకు డూయింగ్ బై లెర్నింగ్ విధానంలో పాఠ్యాంశాలు బోధించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల గ్రామ సందర్శన బస్సును పాఠశాల చైర్మన్ కేపీ రాజు, ప్రిన్సిపాల్ రోయజనా ఖాన్ జెండా ఊపి ప్రారంభించారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేశా..

- ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన



రేగాన శ్రీనివాసరావు

నెల్లిమర్ల: తన పదవీకాలం పొడిగించినందుకు ఏపీ టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రెండేళ్ల పదవీ కాలంలో రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించానన్నారు. అక్కడి సమస్యలపై ప్రభుత్వానికి నివేదించి, పరిష్కారానికి తన వంతు కృషి చేసినట్లు తెలిపారు. జిల్లాలోని రామతీర్థం, తాటిపూడి, చింతపల్లి, తదితర ప్రాంతాల అభివృద్ధి విషయాన్ని సంబంధిత అధికారులతో చర్చించినట్లు చెప్పారు. తన పదవీ కాలం పొడిగించినందుకు మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబుకు రేగాన కృతజ్ఞతలు తెలియజేసారు.

పనులు వేగవంతం

- కార్పొరేషన్ మేయర్ విజయలక్ష్మి



స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సభ్యులు

విజయనగరం: పాలకమండలి ఆమోదిస్తున్న పనులకు సంబంధించి టెండర్లు ఖరారు కాగానేమ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్ సూచించారు. శుక్రవారం స్థానిక కార్పొరేషన్ సమావేశ మందిరంలో మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 28 అంశాలతో కూడిన అజెండాను పొందుపరచగా వాటిలో ఒక్క అంశానికి తప్ప మిగతా 27 అంశాలకు స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు. టెండర్ల ప్రక్రియ ఖరారైన వెంటనే పనులు పూర్తి చేసేవిధంగా చొరవ చూపాలన్నారు. అభివృద్ధి పనులపై పూర్తి పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. సమావేశంలో కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు, సహాయ కమిషనర్ ప్రసాదరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు పట్నాన పైడిరాజు, బోనెల ధనలక్ష్మి, పిన్నింటి కళావతి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ సారథి సీఎం జగన్

- ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు



సింగవరంలో సంక్షేమ, అభివృద్ధికి ఖర్చు చేసిన వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు


డెంకాడ: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు అన్నారు. మండలంలోని సింగవరం సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధి, అందిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సింగవరం పంచాయతీలో 4,69,45,945 రూపాయలు ఖర్చు చేసినట్లు చెప్పారు. దేశంలో ఎక్కడాలేనన్ని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలోనే అమలవుతున్నాయని చెప్పారు. పార్టీలు, కుల,మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. నాడు – నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పిట్టా అప్పారావు, బమ్మిడి రమణ, లెంక అప్పలనాయుడు, సంచాన కృష్ణమూర్తి, బొల్లు లలిత, బావన గురువులు, బమ్మిడి అప్పలస్వామినాయుడు, ఈఓపీఆర్‌డీ గనివాడ శంకర్ జగన్నాథ్, సచివాలయ అధికారులు, సిబ్బంది, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

విజయనగరం క్రైమ్: వన్‌టౌన్ పరిధి బొగ్గులదిబ్బ సమీపంలో మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 31 మద్యం బాటిళ్ల , కేఎల్ పురం వద్ద ఒకరిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 48 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని వన్‌టౌన్ సీఐ బి.వెంకటరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ నగర్ వద్ద ఒక నిందితుడి నుంచి 13 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకున్నట్లు టూటౌన్ ఎస్సై షేక్ శంకర్ తెలిపారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి..

- ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఏపీటీడబ్ల్యూఆర్ మినీ గురుకుల ఉద్యోగుల వినతి



వినతిపత్రాన్ని అందుకుంటున్న ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు

విజయనగరం అర్బన్: ఉద్యోగ భద్రత, వేతనాలు పెంపు వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పాచిపెంట ఏపీటీడబ్ల్యూఆర్ మినీ గురుకులం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కోరారు. ఈ మేరకు ఉద్యోగులు ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావును పట్టణంలోని అతని స్వగృహంలో శుక్రవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మినీ గురుకులాలు ప్రారంభించినప్పటి నుంచి తక్కువ జీతాలతో పనిచేస్తున్నామని తెలిపారు. కనీసం మినిమమ్ టైమ్ స్కేల్ అమలయ్యేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

పాడేరు వసతి గృహాల సంఘటన బాధాకరం

పాడేరు వసతిగృహాల్లో ముగ్గురు విద్యార్థులు రాధిక, మోహిని, చంటిబాబు మృతి చెందడం బాధాకరమని ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు అన్నారు. మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ ఇటువంటి సంఘటనలు చోటుచేసుకోవడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయనగరం
9951602843
Office mail : vzmadvt@gmail.com